# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన–3 తేదిః 22.9.2014.

దసరా, దీపావళి పండుగల సందర్భంగా సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పలు వరాలు ప్రకటించారు. సింగరేణి లాభాల్లో 20 శాతాన్ని కార్మికులకు చెల్లించాలని నిర్ణయించారు. కోల్ ఇండియా తరహాలోనే 240 కోట్ల రూపాయల ప్యాకెజిని కూడా బోనస్‌గా కార్మికులకు అందిస్తుందని దీనివల్ల ప్రతి కార్మికునికి సగటున రూ. 40 వేలు అందుతాయని ముఖ్యమంత్రి చెప్పారు. పర్‌ఫార్మెన్స్ లింక్‌డ్ బోనస్ (పిఎల్‌ఆర్) పద్ధతిన ఈ చెల్లింపులు జరుగుతాయన్నారు. సింగరేణి గతంలో చాలా తక్కువగా బోనస్ ఇచ్చేదని, అది ఒక శాతం మాత్రమే ఉండేదన్నారు. ఈ దసరాకు మాత్రం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 20 శాతం బోనస్ అందిస్తున్నట్లు వెల్లడించారు. సింగరేణి కార్మికులు ఎప్పటి నుండో కోరుతున్న డిపెండింగ్ ఉద్యోగుల విషయాన్ని కూడా ముఖ్యమంత్రి దీపావళి కానుకగా పరిష్కరించారు. దాదాపు 3,100 మంది పెండింగ్ డిపెండెంట్లకు ఉద్యోగావకాశం కల్పించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. పెద్దపల్లి ఎంపి బాల్కసుమన్, చెన్నూర్ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు, రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే చెన్నయ్య, మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు తదితరులు ముఖ్యమంత్రిని కలిసి సింగరేణి కార్మికుల పక్షాన వినతి పత్రం అందించిన సందర్భంగా ముఖ్యమంత్రి పై విషయాలు వెల్లడించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం